మధ్యదూరం

కందుకూరి లింగరాజు

మంకేశ్వరరావుకు పెళ్ళయినప్పటి నుండి అత్తవారినిగురించి ఆలోచించడమే ఎక్కువైపోయింది. పెళ్ళిలో కట్నాలు-కానుకల విషయం ఎల్లాగున్నా వాళ్ళు చూపించినహోదా, అమర్చిన సదుపాయాలు, అంతా ఓగడియారంలో మరల్లా పనులయిపోవడం ముగ్ధుణ్ణిచేసింది. పైగా అంత నిర్దుష్టంగా ఏకీలు కాకీలు పనిచెయ్యడం అన్న విషయం ఆశ్చర్యంకల్గిస్తే, ఇదివరలో తను చూచిన పెళ్ళిళ్ళలో, కాలూ చెయ్యి విరగతన్నుకోడాలు చూడ్డం ఇంత గొప్పగా పెళ్ళి ఎల్లా చెయ్యగల్గేరన్న ఆశ్చర్యం జమకూడి, మామగారు చాలా కంజూయింపు మనిషి అన్న భావం ఏర్పడిపోయింది.

దీంతో, అత్తగారు, బావమరుదులు మరదళ్ళు వగైరా వాళ్ళ కుటుంబం అంతా ఒకళ్ళతర్వాత ఒకళ్ళు, వాళ్ళు వాళ్ళు పంచుకున్న పాత్రలు చూస్తే, అవి కూడా సరిగ్గా సరిపోయేయన్నట్టు కన్పించేయి. దీంతో ఆ సంసారంలో ఈ పెళ్ళంతా అతుక్కుపోయిన సమిష్టిసముదాయం అనుకుని, గౌరవం పెంపొందించుకున్నాడు. వాళ్ళ రెండంతస్థుల భవంతి, హోదాకల్గిన ఉద్యోగం, లోకంలో ఆయన సంపాదించిన స్వార్జితం, పలుకుబడి, ఉన్నతి, వీట్ల కలయిక అంతాకూడా పర్యవేక్షిస్తే ఓ అణకువ, భృత్యభావంకూడా కలిగించేయి.

దాంతో పుట్టింటివైపు సమీక్ష ఆరంభమయింది. చిన్న పల్లెటూళ్ళో ఉండి వ్యవసాయం చేయిస్తూ, పెద్దరైతులా జీవించే తన అన్నగారు, వాళ్ళపిల్లలు, అక్క చెల్లెండ్లు, ఆ ఫాయిదాలోనేవున్న సంసారాలు, ఇవన్నీకూడా యెన్నోతరాలు అత్తవారికీ, పుట్టింటివారికీ తేడావుంది. వీళ్లు వాళ్ళవడానికి కనీసం నాలుగు పుట్టుకలైనా పొందాలి అన్న భావన యేర్పడడానికి పునాదులు త్రవ్వేట్లు మనస్సు ప్రోత్సహిస్తోంది.

ఈ ప్రోత్సాహం, యిన్ని వత్సరాలు కూడా, కళ్లల్లో పెట్టుకునే, నీ పుట్టింటి వాళ్లు పెంచేరు, చదువు చెప్పించేరు, ఆఖరుకు నీ కాళ్లమీద నువ్వు నిలబడేవరకూ, అన్న కృతజ్ఞతను ప్రక్కనా, ఈ నవ్యజీవనంలోని మెరుపు - అతనిదృష్టిలోవున్నతి - దానికి సమంజసమైనతలంపుయిచ్చి, నరాల్లో నిల్చుకోడానికి వొప్పుకోలేదు. చదివినచదువులోని భావన, ఆశ, కొంతవరకూ, తొంభైతొమ్మిదిపాళ్లు, ఈమధ్యలో వచ్చిన సిరికలవాళ్ల సంపర్కం. అనునయాన్ని రానివ్వకుండా చేసేసింది.

దాంతో మనస్సే మారింది కూడాను. అప్పటినుండి యేపని చేసినా, ఈ స్థితిలో 'మామగారుండివుంటే ఎంతదర్జాగా చేస్తారు? ఎంత హుందా చూపిస్తారు?' అన్నదృష్టిలో ప్రతీ చిన్నపనిని సమీక్షించి, ఆచరణలో పెట్టడం అలవాటైంది. ఇదివరకు పావలాతో చేయించినపని, ఈరోజు రూపాయిన్నర ఖర్చు అవడంతో ఆశ్చర్యపడేవల్ల, జరిగేక్రియ ఒక్కటే అయినా, ఓ గొప్ప వైభవం వాట్లకి ఆపాదించడం అనే తృప్తితో, అత్తవారితో సమాన ఫాయిదాలోకి తనూ చేసేడు, చేయించగలడు అన్నగర్వం వచ్చేది.

దీనికితోడు భార్య సుబ్బులక్ష్మి ఆ, ఆ, సమయాల్లో "మా నాన్నగారు కూడా ఇల్లాగే చేసేవారు" అనడంతో శరీరం మొలామా చేసుకునేవాడు మంకేశ్వరరావు.

కాపురానికి వచ్చినప్పటినుండి సుబ్బులక్ష్మిని చూస్తూనేవున్నాడు. ప్రతీ చిన్న గృహకృత్యంలోనూ ఓ ప్రత్యేకతరహా కన్పడేది. ఆఖరుకు కామెర్లకళ్ళకి ప్రపంచం పచ్చగా కన్పడుతూవుంటుం దన్నట్టే నడకలో, చీరకట్టులో, రవిక తొడుక్కునే విధానంలో, పాంజేబుపట్టాల ధ్వని, ఒక్కటేమిటి అన్నిట్లల్లోనూ ప్రత్యేకతే కన్పించేది. ఎల్లాగైనా కాచివడపోసిన బంగారం అది అన్న నిరుకులోనూ పడిపోతే, అక్కడ వొదిసావుంచి, నల్గురైదుగురు పిల్లల్తో వాళ్లందర్నీ గాలికీ, ధూళికి వదిలేసింది. తనవాళ్ళ ఒక్క విషయంలో ప్రత్యేకత చూపించదు. ఏదో సత్రంలా వుంటుంది యిల్లు - అన వరసలో ఆలోచనలు సాగించేవి. దాంతో ఎంతవిహ్వలంగా వుంటారో అనిపించేది. తను అల్లాంటి వాతావరణంలో పెరగవలసివచ్చిందని, పెరిగేను అన్నది తలచుకుంటూనే ఉగ్గపాలతో తేమల్దం ప్రారంభించేది. ఎల్లాగైనా మామగారే ఇవ్వాలి క్రమశిక్షణ అన్న ఆరాధన, దాంతో సుబ్బులక్ష్మికి గృహిణికంటె, నెత్తిమీద దేవత అన్న స్థానం వచ్చేసింది, తెలియకుండానే. అది ఇచ్చేడు కూడాను మందేశం.

ఆ రోజుల్లో నెలకు కొద్ది రూపాయిలు వచ్చే జీతం సరిపోదని, ఇంకోదానికి దరఖాస్తు పెట్టేడు. అటు ఆ దరఖాస్తు పోస్టులో వెయ్యడంలో, ఇటు మామగారికి, ఇల్లా తెలియపరిచేడు. నెల తిరక్కుండానే,

విషయానుక్రమణిక

ముఖచిత్రం: '[illegible] రాముడు' చిత్రంలో ఎ. నాగేశ్వరరావు.

మధ్యదూరం	4
చీకట్లో వచ్చు [illegible]	10
ముక్క	11
దుర్గామందిరం	12
అమ్మ	18
సంపద తెచ్చిన సంతాపం	23
వనితాలోకం —	27
అంతరార్థాలు	31
బాలసాహితి —	35
కథాకేయ సుధానిధి —	36
మార్టిన్ రాట్లర్ — (సీరియల్)	38
పిల్లి చేసిన పెళ్ళి	43
సినిమా —	50

అర్థరు రావడంతో, ఏదో తెరవెనుకమామ గారు తిప్పకచేసేరు, అందువల్లే ఉద్యోగం వెంటనే అయ్యింది. అన్న విషయం, ఇక మామగార్కి నివాళి పట్టేంతటి ఆరాధన లోకి వెళ్ళింది. కూర్చుని అందరికీ ఈ విష యానికి చిలవలూ పలవలూ అల్లి ఉత్తరాలు వ్రాసేడు.

దీంతో ఇటు ఖర్చులు పెరిగేయి అటు వచ్చే రాబడి సరిపోక పోవడంతో కొత్త అన్నగారు ఏమైనా నెలనెలా, పొలాల మీదవచ్చేశిస్తు, తినపాలిది, పంపిస్తే బావుం డును అన్న ఆలోచన వచ్చింది.

యధాలాపంగా ఆ రాత్రి సుబ్బులక్ష్మితో ప్రస్తావించేడు.

"అవును. ఇన్నాళ్ళనుండీ చెల్లంకొట్టిన రాయిల్లా మాటాడక, వూరుకున్నారు. దాంతో దమ్మిడీ దక్కనివ్వకుండా ఆయన స్వాహాః చేసేడు. వాటాలు పంచమనండి" అంది.

ఇన్నాళ్ళూ అన్నగారంటే భక్తితో శే భియం కల్పకుని ఉన్నవాడు, ఈ ఒక్క ముక్కలో చెప్పిన తాత్పర్యాన్ని గ్రహించి, అమల్లో పెట్టడం అసాధ్య సాధ్యాల మధ్య తికమకలాడి ఏమీ మాట్లాడలేకపోయేడు.

సుబ్బులక్ష్మి క్షణికంలో గ్రహించినట్టే ఈ ఎగతీత దిగతీతల ప్రవృత్తిని, "మానాన్న గార్కి ఉత్తరం వ్రాయండి. ఆయన ముఖా ముఖీగా, కరాఖండీగా, అమీ తూమీ తేల్చేస్తారు. అంత మౌనంగా వుండబట్టే ఈ సంసారం ఇల్లావుంది" అని ఈసడించి నట్టే అనేసింది.

చురుక్కుమంటే, గబగబావెళ్ళి మామ గార్కి ఓ పెద్ద వుత్తరం వ్రాసేడు. ఆఖరుగా "ఇల్లా ఇన్నాళ్ళనుండీ, మా అన్నగారు తన ఆధ్వర్యంలో పొలాలవిషయం నాకు తెలియ కుండానే వ్యవహారాలునడిపేరు. నావాటా నా హక్కు, నాకువచ్చే అయివేజు ఎంతో తెలియకుండానే ఉంచేరు. ఇప్పుడు ఇంక మూగగా వుండడంలో నాబాధ్యత లేదు.

ప్రపంచానుభవం కలవారు, వ్యవహారా లన్నీ మీకుకరతలామలకం,మీరు యిందులో కొంతజోక్యం కల్గచేసుకుని, ఏదో విధంగా పరిష్కారంచేసి, రిజష్టరీచేయించమని కోరు తున్నా. శ్రమకు అన్యధా భావించరని ఆశి స్తున్నా" అనీ వ్రాసేడు.

పోస్టులో వేసినప్పుడే - తన కాళ్లమీద తను నుంచునేవరకూ, అన్నయ్య, వదిన యెన్నో చేశారు. ఆఖర్కి వాళ్ల సదుపా యాలు కొంతవరకైనా త్యాగం చేసేరు. అల్లాంటి వాళ్లమీదనేక త్తిదువ్వడానికి సిద్ధం అయ్యేవు. అందులోనూ, నడమంతరంగా వచ్చిన మామగారి అండ చూచుకుని--అన్న సత్యం యెత్తిపాడిస్తే, కుమిలింపు పొందేడు.

అత్తిల్లు, పుట్టిళ్లమధ్య త్రాడుమీద తనో దిష్టిపిడతేమో అనీ అనిపించింది.

గుమ్మం యెక్కే సరికి సుబ్బులక్ష్మి కోర్టు వ్యవహారాల్కి వచ్చినరైతులో "ఆయన్ని వాజమ్మక్రింద జమ చేసి, ఇన్నాళ్ళూవచ్చిన శిస్తు గుటకాయస్వాహా చేసేసేరు ఇంక సాగవు అని చెప్పు. ఆస్తిపంపకం వెంటనే జరిపించాలని, దానికి మధ్యవర్తిగా మా నాన్నగారు వుంటారని కూడా వాళ్ళకి నొక్కి చెప్పు" ఆవరపలో ప్రదర్శనం ఇచ్చేసింది.

వాడు పెట్టిన దండాలు అందుకున్నట్టే చెయ్యివూపి, తను యెంతవరకూ వాజమ్మ అయ్యేడు, అన్న ఆలోచనలోనే, నూతి మీద చేద, గిలకమీదనుంచే లోపల్కి దిం చేడు. పరధ్యాన్నంలో మళ్లీ త్రాడు చేదేడు, బాల్చీలో నీళ్లు ములిగేయో లేవో కూడా చూడకుండానే. ఉత్తిబాల్చీ వచ్చింది.

* * *

భూమి పంపకాలవిషయం ఏరోజునుండి భార్యకు చెప్పేడో ఆరోజునుండీ ఏదోఓసమ యంలో అన్నగారు, వదినగారువాళ్లఇంట్లో నడచిన ఉమ్మడి వ్యవహారపు రోజాలు గూర్చి ప్రస్తావన తీసుకురావడం, తను చెప్పిన సమాధానాలకు అర్థాలుతీసి, వాళ్ళు చేసిన కుట్రలు అనేట్లు ఎత్తిచూపించడం సుబ్బులక్ష్మికి ఓ దినచర్య అయ్యింది. ఈ సమీక్షలనన్నిటిని నోరుమూసుకు వినడం మందేశ్వర్రావుకు అలవాటు అయ్యింది.

ఇది అలవాటే అన్నది సత్యం అయినా, సుబ్బులక్ష్మి చెప్పిన విషయాలన్నీ కూడా బేసబబుగా లేవన్నట్లు కన్పడేవి. దాంతో ఇన్నాళ్ళూ తను కళ్ళుమూసుకు కూర్చు న్నాడు అని ములుకర్ర పొడిచినట్లయితే, "మామగారు వస్తారు. పంపకం అవుతుంది. అయ్యింతర్వాతనే, ఇన్నేళ్ళూ ఆస్తిమీద వచ్చిన శిస్తుకు జమాఖర్చులకు నోటీసు ఇప్పించాలి" అన్న ఆలోచన క్రమ్మేది.

దాంతో అన్నయ్యపని అవుతుంది. వదిన గారిమెళ్ళో కట్లకాసులపేరు అమ్ముకొడ్డో, రెండుజాల బిళ్ళమీద సాక్షుల్తో సంతకం చేస్తాడో చూస్తాగా. అని ధీమావచ్చేది.

దీంతో సంతోషమూ తను అన్నగారి మీద ఒక భిన్నం జయించేసేసేను అన్న గుర్తు పొడిస్తే, రెండుచెండ్లు మల్లెపూలు, వాట్లకి దాకురేకు చుట్టబడివున్నవే, మార్వాడీకొట్లో కాజాలు, జీడిపప్పు, పకో డీలుకొని, ఇంటికి పట్టుకువెళ్ళేడు.

పుచ్చుపువ్వులా అంది పుచ్చుకుంటూనే "నాన్నారు ఉత్తరంవ్రాసేరు. మీ అన్న గార్కి పెద్ద ఉత్తరం వ్రాసేరుట. జవాబు చూచుకుని తానే బయల్దేరి వస్తారుట..." అంది.

"నిజంగా?" అంటే వెనువెంటనే ఆయన కధనరంగంలోకి దిగుతానన్నది సంశయాస్పదంగానే వుండిపోవడంవల్ల, ఆశ్చర్యంలో అడిగేడు.

ఉత్తరం చేతులోపెట్టి "మా నాన్నతో వ్యవహారం ఏమనుకున్నారు. మీ రన్నట్లుగా తేల్చేం అనుకున్నారా ఏమిటి?" అన్న చూపులూ ప్రదర్శించింది.

మందేశ్వరం నాల్గు సార్లు చదివేసు ఆ ఉత్తరాన్ని గోడకు ఆనుకుని, కుర్చీలో కూలబడీ, కొత్త కాళ్లుజాపి నవుంనాగ్స్ ఆఖర్కి బిగిసిపోయి, భక్తీ, గౌరవం యెక్కువైపోతే, ఉత్తరమే మామగారు అన్న భావప్రకటనల్తో చదివేడు. చదివిన కొలదీ క్రొత్తకారణాల్లో మామగారు దివి నుండి భువికి దిగినదేవత అన్నది ఇనుమడిం చింది.

పువ్వులు తురుముకుని, కాఫీ తెనూనే "మీ వొదినగారు, పెద్దాడిని, ఆడపిల్లని పంపించింది,"

"ఎందుకూ?"

"వాళ్ళింటిలో సత్యనారాయణ వ్రతం, వెంకటేశ్వర దీపారాధన చేసుకుంటున్నారట. భోజనానికి."

"ఎప్పుడూ?"

"ఎల్లుండి."

"అయితే వెళ్ళాలేమో!"

"ఎల్లా వెడతాం? ఆదివారంనాడు కూ చెల్లెలు కొడుక్కి పుట్టువెంట్రుకలు తీయి స్తారట. మనం అందరం వెళ్ళకపోతే నాన్నారు ఊరుకుంటారా? చెల్లెలు మనస్సు కష్టపెట్టుకుంటుంది."

"మరి...?"

"మీరు ఆఫీసుకి శెలవు పెట్టండి. నాన్నారికి ఉత్తరమూ వ్రాయండి మేం అంపరం శనివార సాయంకాలం కోచీలో వస్తున్నామని..."

"వాళ్లకు..." అనలేక అన్నాడు.

"ఉత్తరం యెందుకూ? మాట్లాడక వూరు కుంటే సరిపోతుంది."

బాధ కల్గింది. తను అక్కడ వుంటే రోజు లలో, ఇంట్లో ఏశుభం వచ్చినా, మండపం కట్టించడం, తోరణాలు, పందెళ్లు పరదాలు ఊళ్లోకి వెళ్ళి పాలు, పెరుగు, కూరగాయలు తెప్పించడం, ఆఖరున కూరబుట్ట పుచ్చుకుని వడ్డించడం కూడా తన ఆధ్వర్యం



★ మధ్యదూరం ★

క్రిందటి యింతో కంజాయింపుగా జరిగేది. తిరుబడే వుండేదికాదు. గంటలు గడిగ్తేవి ఆ ఇంట్లో ఆ రోజుల్లో తనకో ప్రత్యేకస్థానం వుండేది పైగా "ఒరేయ్! సుందరేశం. అంతా నీమీదనే పెట్టుకున్నారోయ్. ఏంచేస్తావో" అని అన్నగారు పెదిమలు కదల్చకుండానే అనియ్యాపంతో, తన బాధ్యత గురుతరంగానే వుండేది.

ఈ నాడు! ఇవన్నీ అన్నయ్య చేసుకోగలుగుతాడా? ఇంటిపేరు నిల్పుకొని సంబాళించుకోగల్గుతాడా? అంది వచ్చిన కొడుకులు కూడా లేరాయె? అన్న ఆవేదన కల్గింది. తనేనా వెళితే ..

ఆ ఇంటికి వెళ్ళడానికి ఒకళ్ళను అడగక్కర్లేదు ఎప్పుడువెళ్ళినా ఆహ్వానిస్తూనే వుంటుంది వదినగారు మీగడతో, అవకాయ అన్నం పెడుతుంది అన్నయ్య కళ్ళల్లోంచి నవ్వుతాడు ఈ రోజు తనే దూరం అయ్యేను అనిపించింది. దీనికి కారణం ఎవరూ అన్నది ఆలోచించడానికి ఆ పాతు చాలటం లేదు

లోకం పోకడ ఇంతే అని సమాధాయింపు కూడా అతుకులబొంత అవుతోంది వమున్నా, పెళ్ళాంబిడ్డలు, ఇవి రావడంతో కన్నవాళ్ళకు దూరంఅవాలని, ఏ చరిత్రలోనూ వ్రాసిలేదు; వ్రాసివుంటే అది వంశపారంపర్యా వచ్చే కధల్లో ఒకటి అనుకుని తృప్తిపడడానికి, ఏ విధంగానూ అనువయంకు ఆధారం కన్పడటం లేదు

ఆ ఆదివారం భార్యాబిడ్డల్తో అత్తవారింటికివెళ్ళివచ్చేడు అన్నగారికి ఉత్తరమైనా వ్రాయకుండానే ఉన్నాడు. మామగారిచ్చిన శేలంఅంచు జరీచాపులో, ఈ అన్యాయం దాచుకుందామనుకున్నా, అది జల్లెడలోంచి చూచినట్లే అంచులు మెలామా చేసింది.

వచ్చేటప్పుడుకూడా మామగారు అన్నగారి ఉత్తరంప్రకారం ఆ వూరువెళ్ళి, మూడోరోజు సాయంత్రానికి ముసాయిదా వ్రాసి తెచ్చేడు తర్వాత ఆ సబురిజిస్ట్రారు ఆఫీసులో అది రిజస్టరి అయ్యింది. దస్తావేజుపై సంతకం పెట్టుతున్నప్పుడే, కళ్ళు చెమిర్చాయి తన తాత, తండ్రి, అన్నగారు తనూ ఈ వంశాల అనుక్రమణికలో లోకం ఎంత మార్పు తీసుకు వచ్చిందో, తనే దీనికంతా కారణం అనీ తట్టింది.

బయటకు వస్తున్నప్పుడే "అన్ని కవుళ్లు కూడా రేపు విజయదశమికి ఆఖరు అయిపోతయి నీ పేరు గ్రామ లెక్కల్లో పట్టా మార్పు చేయించమని కరణంతో చెపుతాను. నీవంతు ఏభైవేల ఇటికా అమ్మకం పెట్టుకోవచ్చు నీవాటాలోవుంటున్న స్కూలు మాస్టరుతో అద్దెవిషయం నిర్ణయం చేసుకోవచ్చు ఇంతవరకూ అతన్ని ఊరకనే అద్దె లేకుండానే వుండమన్నాను" అని అన్నగారు అప్పగింతలుగానే చదివేడు

ఈ నీ, నా లు తలవంచుకునే విన్నాడు ఒక్కొక్క విషయం ఒక్కొక్క పెద్దబరువును తనమీద పెడుతున్నట్లు తట్టింది, ఈ అనుభవంలేని జీవితంలో ఒకే వంశంలో రక్త స్పర్శతో పుట్టినప్పటికి, ఈనాడు ఈ భౌతికాల తెగతెంపులో, జీవితాలు కూడా వేరైనట్లే బాధపడ్డాడు.

ఆరోజు మనిషిగానే వుండలేక వ్యధపడ్డాడు. గుండెలస్పందనం ఉధృతంగానే వస్తే మనసారగా ఒక్కసారి రొలుగత్తి ఏడ్వాలనిపించింది

తను, తన వ్యక్తిత్వం ఆదర్శం ఈనాటి పూర్తిరొముబాటు రొల్లావున్నా, సుబ్బలక్ష్మిమాత్రం, పేరాయి దుష్ప్రభుత్వాల బారినుండి, తమ సంస్థానాన్ని స్వతంత్రంలోకి తెచ్చుకున్నట్లు, ఏలినాటి శనికి ఉగ్ర జపహోమాలు చేయించి శాంతి కల్గజేసినట్లు సంతోషపడింది

"మా నాన్నగారు ఉండబట్టే, హాడలి, ఏంకోర్టులకు లాగుతారో అన్న భయంవల్ల మీ అన్నగారు ఒప్పుకున్నారుగాని లేకపోతే. విజయదుందుభి మ్రోగినట్లే ఉంది

కళ్లప్పగించి చూచేడు

"తమనమాత్రం, యీ మూడు రోజులూ హోరాహోరీవి వాగ్వాదాలు చేశాకుట పాలా గట్టిపిండం మీ అన్నగారు అన్నారు నాతో..."

చిరునవ్వు తెప్పించుకోవాలనుకున్నా, అది రాలేదు.

"అయినా..." ప్రశ్నార్ధకంలో ఆగి చూచింది.

సుందరేశం ఈ అసంపూర్తి ప్రశ్నను అర్ధంచేసుకుందుకు, ఊహ పని చెయ్యలేదు దాంతో 'ఏమిటి' అన్నట్లు కళ్ళనోటి చూచేడు.

"పాత బకాయిలను గూర్చి మాట్లాడకుండా వూరుకోవడం ఏం బావోలేదు"

ఎంతదెబ్బ కొట్టినట్లయింది.

ఇదేప్రశ్న, అగ్రస్థానంలో భోజనాల దగ్గర మామగారు కూర్చుని, ఆరాత్రి వేసేరు పునః.

"ఇప్పటి ఉజ్జాయింపు ఆదాయం ప్రకారం మనం లెక్కలుకట్టినా, నీకు ఆయన ఇంకా నాల్గైయిదు వేలు పైగా బాకీ పడతాడు.." అని వాళ్ళమ్మాయి వైపు చూచేడు

"అబ్బో! అంతే ..! నేను చాలా రోజులనుండి అనుకుంటున్నాను; ఓపదిపన్నెండు కాసులు పెట్టి చంద్రహారం చేయించుకోవాలని ఇన్నాళ్ళూ మెదబోసిగానే వుండిపోయింది పైగా పెద్ద అమ్మాయికి ఒక్కపేట సన్నగొలుసు, రెండు జతల గాజలైనా చేయించాలి; ఎదుగుతున్న పిల్ల ..' అని తండ్రివైపు చూచింది

ఆయన సుందరేశంవైపు హేళనగా చూచినట్లేచూచి నవ్వేసేడు.

కడుపులో చెయ్యి పెట్టి కెలికేసినట్లే అయ్యింది సుందరేశాన్కి తట్టుకోలేక కోపమూవచ్చింది ఇంకోడైతే ఆ మామగారి ముసలి తలకాయ పట్టుకుని "ఓరి ముసలినక్కా నీకెందుకురా"అని గోడకు నాల్గైదుసార్లు ఠంగుమనిపించాలన్న ఉకంఠ వచ్చేవుండును. కాని దాన్ని దిగమ్రింగుకోవలసి వచ్చినట్లే మ్రింగుతూ

"ఏంచేద్దాం అంటారు?" అన్నాడు.

"దావావెయ్యాలి." అంది మగ్గి సుబ్బలక్ష్మి

"అది మంచిపద్ధతే" అని నీళ్ళు నమిలినట్లుగా తలవూపేసేడు.

"డిక్రీ అవుతుంది. జప్తునోటీసు జారీచేస్తారు అమీనా వచ్చి జప్తు చేస్తాడు తర్వాత వేలంపాట అందులో అన్నయ్య కొన్నవన్నీ కూడా మనం పాడేద్దాం దాంతో ఇన్నాళ్లు నన్ను పీల్చి పిండిచేసినందుకు ప్రతిక్రియ చేసినట్లవుతుంది. వదిన మెళ్లోవి తీయించి తను గొప్పవాడు అవుతాడు కూడాను. ఏమంటావు సుబ్బూ!" అన్నాడు సుందరేశం. ఆ అనడంలోనూ, అతి నెమ్మదిగా, శాంతంమూర్తీభవించినట్లే, మాట తొణకకుండానే అన్నాడు

ఒక్కసారి తండ్రీ కూతురు ఇద్దరూ నోరు తెరిచేసేరు. తేరుకుని ముసలాయన "ప్రపంచానుభవం నీకేం తెలుసు? ఇంకా కుర్రాడివి. అన్నీ కూడా మనస్సుకు అంత ఎక్కువగా పట్టించుకుంటే, మనం జీవించలేమోయి!" అని ఉత్తర పరిషేచనం చేసి లేచేరు.

ఈ మాటల ధ్వని సుబ్బలక్ష్మికి తువ్వాశ తగిలితే, నోరు కుట్టేసుకుని మూగముత్తయిదువే అయ్యింది.

"ఎల్లా అర్ధం అయేటట్లు నీకు చెప్పగలను అన్నయ్యా" అని ఆరాత్రి చాలాసేపు నిద్రపోకుండానే ఆలోచించేడు.

మర్నాడు సాయంత్రం రైలు ఎక్కేంతే ముందు శేలం అంచుజరీచాపు పెట్టి వంగి నమస్కారం పెట్టేడు సుందరేశం మామగారికి.

* * *

ఆనాటి రాత్రి జరిగిన సంఘటనను సుబ్బలక్ష్మి మర్చిపోలేకపోయింది. ఇన్నాళ్ళూ తన భర్తను చెంగున ముడివేసుకున్నానని విర్రవీగింది. అల్లా అక్కచెల్లెం



విశాఖపట్టణం హార్బరు —ఫొటో. కని మెరకిల రామారావు, విశాఖపట్టణము

ప్రతో చెప్పనని దాబు ప్రదర్శించింది. విద్యార్థిత్వ కూడా తను ఒక్క మిథ్యా ప్రపంచంలో వున్నట్లే అయ్యింది. తన దర్శి ఇంత నిర్వాసత్వం, కించపరుస్తాడని అనుకోలేదు. పైగా గీచిన గీటు దాటని పరిస్థితిలో కట్టుకున్న అంతస్థులు అన్నీ పేక ముక్కల మేడవలె అయితే భరించుకోలేక పోయింది.

తక్కిన రోజుల్లో ఈ కోపాన్ని పైకి కనపడేట్లే ప్రదర్శించింది. ఆఖరుకు ఆయన తెచ్చిన మల్లెపువ్వుల్ని కూడా తలలో ముడుచుకోకుండానే, చింపిరి జుట్టుతోనే కన్పించింది. మాట్లాడ్డం, అదేనా ముక్తసరిగానే జరిపించింది.

ఈ పదిరోజులనుండీ చేస్తున్న తరహా మాస్టారే వూహిస్తున్నాడు ముందేకం. తన దృక్పథంలో ఆమె చూడలేదు. చూడ్డానికి కనీసం ప్రయత్నించదు. అల్లా చెప్పడం కూడా వ్యర్థం అని తెలుసు. అయినా తను క్రియాత్మకంగా ఏమీ చెయ్యలేని పరిస్థితి వచ్చేసింది.

తీరా పుట్టింటికి మామగార్కి, తను ఇల్లా చేస్తున్నాను అని ఏమైనా వుత్తరం వ్రాస్తుంటేమో అన్న భయం వేసింది. దాని వల్ల అటు ఆయన దృష్టిలో కూడా, తన స్వాతంత్ర్యము, స్వాభిమానం అన్న భావాలు ఏర్పడు తుంది అన్నది బాధపెట్టేది. ఆయన యీ

★ మధ్యదూరం ★

పుత్తరం ఆధారంగా తన్ని కాస్త దూరంగా వుంచితే, ఆ క్రొత్త స్వతంత్రంలో తాను ఆగలేడు. ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అయిపోతూ వున్నాడు. రూపొందితే ఏకాకి అయిపోతాడు.

అందువల్ల ఏదోవిధంగా, సంధి చేసుకోవాలనుకుని, ఎన్నో మార్గాలు ఆలోచించేడు. ఒక్కటీ అతికినట్లు కన్పించలేదు. ఆరోజు తన ఆఫీసు సహకార సంఘంలో ఆరువందలు రూపాయలు అప్పు పెట్టి, వాటితో పది సవరనులూ కొని తీసుకువచ్చేడు.

దారిలో పువ్వులూ, మిఠాయికొన్నాడు.

పెద్దమ్మాయిని పిల్చి, అవన్నీ చేతులో పెట్టేడు. "తీసుకు వెళ్ళి, మీ అమ్మకు ఇయ్యి" అన్నాడు.

రోజూ మిఠాయి, పువ్వులూ అందుకోవడం అలవాటే అయినా, ఈనాడు వాటికితోడు పది సవరనుల గుర్రపు మార్కు కాసులూ మెరిసిపోతే, ఒక్కసారి నువ్వెపిట్టే అయిపోయి, బ్రిడ్జిగాజులు జత, మిరియాల జతిఒకటి, పలకబిళ్ళల గొలుసు, జూకాలూ, చేయించుకోవాలి అన్న సంబరంలోనే వంటింట్లోకి పరుగెత్తింది.

"అమ్మా! నాన్నగారు నీకుఇమ్మన్నారే"

"దేవుడిగూటి దగ్గర పెట్టు."

"పువ్వులు ఒక్కటేకాదే. ఇవ్వాళ..."

"ఏమిటదీ!"

"బంగారంకూడా తెచ్చేరే!"

"ఏమిటీ" అంటూనే లేచివచ్చింది.

"మరి నాకేం బ్రిడ్జిగాజులు, పలకల గొలుసు..."

"ఇల్లా ఇయ్యి ముందు"

చేతిలోంచి పూల్లాక్కున్నట్లే తీసుకుని లెక్క పెట్టింది. అవి మెరిసిపోయేయి గబగబా దువ్వెన్నతో ఇటు, అటూ సవరించుకుని, స్వహస్తాల్తో కాఫీ ఫలహారాలు పట్టుకువెళ్ళింది. ఆయన్ని ఈ వారంరోజులు దూరంగావుంచి, ఎంత బాధపెట్టేనో అన్న కుమిలింపు, అందులో దుఃఖంకల్గితే,గుమ్మం నుంచి ఒక్కఅడుగులోనే కుర్చీదగ్గరకువెళ్లి

"అల్లా తలపట్టుకున్నారేం! తలనొప్పిగా లేదుకదా!" అంది. పమిటిచెంగుపెట్టి లేదని ఊపిన నుదుటిని తుడిచింది.

"వాళ్ళ ఆచార్లుగారి అమ్మాయికి నూడిదలు తెచ్చేరుట. మిఠాయి వగైరా పంచిపెట్టేరు...ముందు కాస్త కాఫీ తీసుకోండి"

మీ అదృష్టము చెప్పబడును

మీ అడ్రసు వ్రాసి మాకు ఒక పోస్టుకవరు పంపవలెను. త్వరపడి వ్రాయుడు.

D No:-3/552, Near Jail, WALTAIR.R.S

క్షుద్రదేవత ప్రత్యక్షమైనట్లేతట్టింది. మాట్లాడకుండానే త్రాగేడు. గుమ్మందగ్గర నాన్నగారైనా కనీసం తనువు తీరుసారేమో అని ఆశిస్తూవున్న కూతుర్ని పిలుస్తూనే, "వాళ్ళ నాంచారమ్మకనకాంబరపు పువ్వులు ఇస్తానంది. వెళ్ళి తీసుకురా" అని పురమాయించింది.

అడుగుల్లో అడుగులు వేసుకుంటూనే అమ్మాయి వెళ్ళింది.

వెనువెంటనే చెంగుకొంగు అడ్డంలోనే ఎక్కిళ్ళమధ్యనే "నేనేం చేసేనని ఇల్లా కోపగించేరు? మా నాన్నని, అమ్మని అందర్నీ ఒదిలిపెట్టి మీకే అన్నీ అనుకుంటే, ఇల్లా ఏడిపిస్తే బావుంటుందా? తలకాయి తీసేసినట్లే వుంది నాకు..." ఆ వరసలో రసవత్తరఘట్టంలో మొదలు పెట్టింది.

అనుకున్నాగ్, ఎదురుచూచింది ఒకటి. తీరాజరిగింది ఇంకొకటి. తట్టుకోలేక, రెండు చేతుల్లోకి తీసుకుని ఊరడించడం మొదలుపెట్టేడు మందేశం.

ఆ రాత్రి...

"అన్నయ్య పంపేడు. దాంతో కొన్నాను..." అని చెపితే ఊగిపోయి వెర్రులెత్తించింది.

మర్నాడు సుబ్బులింగాన్ని పిల్చి, పిల్లకు గొలుసు, తనకు రెండుజతల గాజులు పురమాయించి బంగారం ఇచ్చేసింది.

* * *

"నువ్వు మీ అన్నగారివద్దనుండి వాయిదాల్లో, గత శిస్తుబాపతు వసూలు చేస్తున్నందుకు చాలా సంతోషం. పైగా అమ్మాయికి బంగారం కొనిఇచ్చేవన్నందుకు సంతోషం.

పెద్దవాడిని చెప్పాల్సిన బాధ్యత నామీద ఉంది కనుక, కొంత కాకపోతే కొంత అయినా నువ్వు ఇప్పటినుండి వెనుక వేసుకోవాలి. అమ్మాయి పెరిగి పెద్దదవుతోంది. దానికి ఇప్పటినుండీ సంబంధాలు చూడ్డం మంచిది." అన్న మామగారి ఉత్తరం వచ్చింది. ఈ వరసలో వస్తుందనుకున్నా తన కూతురు పెళ్ళి విషయంలో, చురుగ్గా వ్రాయడంతో, ఓ విచిత్రమైన ఆశ కల్గింది. దాంతో ఆశయాలు చిగిర్చేయి.

ఉత్తరం మరోసారి సుబ్బులక్ష్మికి చదివి వినిపించేడు.

"ఎందుకు వ్రాసేరంటావు?"

"త్వరగా ఆయన దగ్గరనుంచి, ఈ పేరుమీదుగానైనా వసూలు చెయ్యమని" అంది.

గుండెలు తడబడ్డాయి. క్రమ్ముకుంటూనే "అదికాదే ఆయన ఉద్దేశ్యం?"

"మరేమిటేమిటి?"

"ఏం లేదులే! అయినా అది తర్వధారం అకకటం లేదు.

అయినా ఇంకా ప్యాకుకాలేదు. ఇప్పనుండీ పెళ్ళిగొడవ ఎందుకు?" అని దప్పరించేడు తను మొట్టమొదటనే ఆ విషయం బయటపెట్టడం ఇష్టంలేక. పెట్టినందువల్ల అవహేళనకు గురిఅవుతానేమో అన్న పిరికితనంలోనూ.

"ఎందుకేనా మంచిది. ఏమైనా మీ ఎరికలోవుంటే చూస్తూవుండమని వ్రాయి" అని నమిలేసేడు.

ఇల్లా యెందుకన్నారో అర్థంకాక తికమకపడింది. ఏదో మాటలసందర్భంలో మేనరికాల గొడవలువస్తే, తక్కున స్ఫురించినట్లే "మా తమ్ముడికి చేసుకుంటే బాగానే వుంటుందికదూ?" అనేసింది.

తలూపి నవ్వేసేడు. పెద్దవుత్తరం తండ్రిగారికి వ్రాసింది. వారంరోజుల్లోనూ ఒప్పుకుంటున్నామని ఉత్తరం వస్తుందనుకుని యెదురుచూచింది. రాకపోవడంతో రైలు యెక్కేసింది.

"అమ్మాయి. సంబంధం కలుపుకుంటే మంచిగానే వుంటుందికాని, వాడింకా ఇంటరేనా పూర్తిచెయ్యలేదు. ఇప్పటినుంచే పెళ్ళిచెయ్యడంలో అర్థంలేదు..." అన్నాడు.

కోపంవచ్చింది. వెనువెంటనే అంతస్థుల తేడాకూడా స్ఫురించింది. బాకుపోటు పొడిచినట్లే బాధపడి, ఆ రాత్రిబండికే తిరిగి వచ్చేసింది.

* * *

అంతవరకూ వెళ్ళినవయస్సులో పెండ్లి సంబంధాలు చూడ్డం, అన్న విషయంలో అనుభవం ఓనమాలు చుట్టలేదు. మామగారు ఎడంచెయ్యి చూపించడంలో, కొలికం పెట్టినట్లే మండుతుంటే, ఎల్లాగైనా సంబంధం నిశ్చయం చేసెయ్యాలన్న పట్టుదల హెచ్చయ్యింది. దాంతో స్నేహితులు అందరికీ ఉత్తరాలు వ్రాసేడు.

అలవాటుప్రకారం, ఎప్పుడూ పిల్లతండ్రి పెళ్ళివాళ్ళను పిల్లను చూచుకోడానికి రావలసిందని పిల్వరు. దీంతో తనకు కనీసం చేతికందివచ్చిన కొడుకైనా లేకపోవడం అన్న ఆరాటనా కల్గింది, ఇంక గత్యంతరం లేనట్లుగా, అన్నగార్ని పెద్ద చెయ్యవలసి వచ్చింది. ఆరోజు ఆయన్నిపంపే ప్రక్కవూళ్ళో వారి అబ్బాయిని రమ్మని కవురు పెట్టేడు.

ఇంతలోపల రాద్ధాంతాలు జరిగినతర్వాత అన్నయ్య, తన కార్యాల్లో చెయ్యి కలుపుతాడా అని అనుమానపడి, సమస్యలు పెంచుకున్న విషయం, చాలా హాస్యాస్పదం అని నిరూపింపబడడంతోటి తలవంపు కల్గినట్లే అయ్యింది. అయినా సాంప్రదాయానుసారం ఆయన వచ్చేడు అని అనుకోవడం

ఆఖర్కి ఆ తాంబూలాలు పుచ్చుకుని, కట్నం, లాంఛనాలు ఇచ్చి పుచ్చుకోడాల దగ్గర మామగార్ని పిల్చి, అన్నగార్ని వెనక్కి తోసేసేడు మందేశం. మామగారు, భోజనాల అనంతరం, 'మనం అనుకున్నవన్నీ కాగితంమీద వ్రాసుకుంటే మంచిదేమో!' అని అనడంలో, ఆయన ప్లీడరీతనం అంతా, ఎంత గొప్పదో అనుకున్నాడు. ఆయన దూరాలోచనకు మురిసిపోయేడు

వియ్యంకుడు మొఖంలో నెత్తురు చుక్క లేనట్లయ్యింది

ఇంటికి వచ్చేటప్పుడు రైల్లోనే "నీకూ కుర్చీ, కాగితాలు, లావు పుస్తకాలమధ్య, సాక్ష్యాల్లో, అమ్మి, కొనుక్కుని పెండ్లిచేసేవని విక్రయీకుడా మనుకుంటున్నావు కాదూ?" అని టూకాయించినట్లయితే త్రుళ్లి పడ్డాడు.

మామగారిమీద వెళ్ళగ్రక్క లేని కోపం వచ్చింది. మానవత్వం అన్నది, పెళ్ళిళ్ళు డబ్బుకాగితాల్తో కాదు, ప్రేమ, అనురాగాల్తో చెయ్యాలి అన్న ప్రాథమికమాత్రం తెలియని ఈయన్ని దుమ్ముదులిపెయ్యాలి అన్న ఆవేశమూ కల్గింది.

దాంతోనే "అన్నయ్యేవుంటే..."

నిజం! అన్నయ్యేవుంటే, ఇంతనైతిక పతనం కాకపోను తను.. ...

కాని అన్నయ్యను తనే దూరం చేసుకున్నాడు. దానికి కారణం...ఆలోచించడానికి మనస్సు కించపడింది.

* * *

విఘ్నేశ్వరుడికి మోదికటినప్పటి నుండి చూస్తూనే వున్నాడు, అన్నయ్య, కొడుకులు, వాళ్లవూళ్లోంచి తెచ్చిన పరివారమూ చేసేపని, అన్నయ్య గతం మర్చిపోయి, ప్రస్తుతంలో, తన వంశప్రతిష్ఠలు, కుటుంబ గౌరవం అన్నీకూడా, ఏమాత్రం ఆదమరుపుగావున్నా, అవి మంటకలిసిపోయి తలవంపులు వస్తాయి రేపు పదిమందిలోనూ తలెత్తుకోలేం అన్న జాగ్రత్తలోనే అవన్నీ జరిగేయి. రోజురోజుకూ ఎన్నోపనులు, ముందు వెనకా ఆలోచించి, చేసేసినవి చిత్తాల్లోకి ఎక్కిపోయేయి

ఆవిడా, మందేశంకూడా వెళ్ళి ఇంకా పదిరోజులుండగానే మామగారు కూతుళ్ళు అల్లుళ్ళతో వచ్చి చెయ్యి సాయంచేసేసి, పెళ్ళంతా విజయవంతం చేసేస్తారని ఆ రోజుల్లో చాలాసార్లు అనుకున్నారు కాని ఏ రోజుకారోజు రైలుకువెళ్ళి తిరిగి రావడమే మిగిలిపోయింది.

ఇంక రెండు రోజులుండనగానే బండిలో ఇంటరు చదువుతున్న బావమరిది, వాడిపై వాడు వచ్చేరు. వచ్చీరావడంతోనే వంటవాడిదగ్గరకువెళ్లి "మా వూరునుండి మాంచి కాఫీ పొడరు పట్టుకొచ్చేం. కాఫీ కలపడం వచ్చా?" అని ఒకరు

"సిజర్‌కంటె, క్యాప్‌స్టైన్ కొంటే మంచిది. లీలాక్‌కంటే మగెల్ బావుంటుంది వేసంకాలం, పాటకచేరీలో షరబత్తు ఐస్ వేసిఇస్తే చాలాగొప్పగావుంటుంది ఆ వరసలో ఒకళ్ళొకళ్ళు మొదలుపెట్టి, తాళం చెవులు, వాట్లను భద్రపరిచే అలమార్లను ఖబ్జాచేసుకున్నారు. మందేశం ఈ కలివిడికి ఆశ్చర్యపోయి, అన్నాళ్లూకల్గిన అన్నగారి వాళ్ళమీద ఆరాధన కొంచెం గ్రహణం పట్టించుకున్నాడు.

తనవైపు, కావలసిన, అండగానుంచున్న వాళ్లే ఆత్మీయత పొందినట్లే చిన్నమాపులో పడ్డాడు. సుబ్బులక్ష్మి మాచేరా మా వాళ్ల కంజాయింపు అని పమిటి విసురుకుంది.

రేపనగా వస్తారనుకున్న అత్తవాళ్ల తరపు వారంతా వచ్చేరు. వాళ్ళవిడిదిల్లోదిగి, వాళ్లూ పెళ్లి వారయ్యేరు; మనుగుడుపులకువచ్చినట్లే.

ఆ పెళ్లి మూడు రోజుల్లోనూ, రెండు రకాల వైరుధ్యాలుమాత్రం బీజం, మొలక, తీగ, డొంక అవ్వడం కన్పించితే, మనస్సులో ఆరాటన పడిపోయేడు మందేశం.

ఎప్పుడు ఏ సమయంలో చూచినా అత్తింటివైపు వాళ్ళల్లో అధికార ఫాయిదాలో చెలాయింపులూ, దానికి కావలసిన తాబేదార్లకోసం, ప్రతీ క్షణంలోనూ తన దగ్గరకువచ్చి, పితూరీలు, క్షణం తీరికలేదు, చేసేపనిలేదు అన్న దృక్పథం కన్పించింది.

రెండోవైపు నడుంలోతుకు పోతున్నా, గౌరవం, మాట, ప్రతిష్ఠ పోతుందని, కనురెప్ప మూయ్యకుండా, ఇరవైనాల్గు ఘంటలూ పనిచేసి, అందర్నీ తృప్తిపరచడం కోసం పడే ఆరాటన, పెదిమలు విప్పని, అంతర్ముఖంగా ఈ చెలాయింపుల్లో కిలుక్కోల్లు తోడుకున్నాం అనేవాళ్ళమీద, కోపం, ఈర్ష్య, అన్నీకూడా ములుకులే అవుతున్నా మ్రింగడం, ఒక్కపెదిమైనా కల్పకుండా మూడురోజుల్లోని ఘంటలూ తడుముకోకుండా జరగడం కన్పించింది. వాళ్లు వచ్చి తనకు చెప్పిన విషయం కన్పించలేదు.

మందేశాన్కి, ఈవర్గ విభేదాల్లోని అంతరాంతరం స్ఫురుకు రావటంలేదు. ఒక్కటి తన్ని బయటేవుంచి, అన్నీవాళ్లు చేసేసేరు, వాళ్లింట్లో విషయంలా. అదే బీజాలు చదవడంలా, అర్థం కాకుండా వుండిపోయింది. ఒక్కొక్కసారి ఈ అంతస్థుల విభేద దృక్పథంలోని వైరుధ్యం, తన్ను ఆరాట పర్చి, అశాంతి కల్గించి ఎప్పుడు అగ్నిపర్వతం పగులుతుందో అన్నభయం కల్గచేసినా, పండిన మీసాల్లోంచి కళ్ళతో నవ్వుతూ, కొలకుల్లోంచి పని చెప్పి, సవ్యంగా చేసి, చేయించే అన్నగారు మాత్రం అందరిలోనూ, అన్నిచోట్లా కన్పించేడు. ఆయనే లేకపోతే...

పెద్ద పంక్తిమీద వియ్యంకుడి దగ్గరకు మామగారు వచ్చి "మాచేరూ! ఏదో వయస్సు మళ్ళింది. ఉండలేక మంచి చేసుకున్నా..." అని నవ్వేడు.

తెలియని అగౌరవంలో ఆయన నవ్వి "దానికేంచాలామంచిపని చేసేరు"అనేసేడు.

కాని మాటల్లోని శబ్ద భేదం తన్ని ఇరుకులో పెట్టేసింది' ఆయన ఒక్కడే కాదు. వాళ్ళ కుటుంబం అంతా కూడా ఒక్కనాడైనా, తన వాళ్ళ సహ బంక్తిని కూర్చుని...

కోపం వచ్చింది. ఒళ్లు మండినట్లే అయ్యింది. కొన్న షరబత్తు సీసాలు, సిగరెట్లు, తనవాళ్లు ఒక్కటేనా...అన్న సందిగ్ధం కల్గింది.

జన తరతుతు జ్ఞప్తికి వచ్చేడు, అంతే.

* * *

ఆరోజు.

వెళ్లే వాళ్లందరికీ యథోచితంగానే బట్టలు పెట్టేడు. అన్నగార్ని, వదినగార్ని కూర్చోబెట్టి, తాంబూలం ఇచ్చినపుడే, ఒక్కసారి రక్తస్పర్శలోని దగ్గరతనం, ఉబికిపోయింది. అన్నయ్యా, తనూ కల్సిన రోజులన్నీ సమీక్ష అయ్యేయి అవి రాలేవు. మర్చిపోలేవు. హృదయాల్ని విడతియ్యలేవు. సామీప్యం...

మెళ్లో జరీచాపువేసి, పాదాభివందనం చేసేడు మందేశం. కళ్ళమ్మటనీళ్లు ఊటలే అయి, కాళ్ల మీద పడ్డాయి...

హృదయం ఉబికింది.అంతమందీ ఉన్నారన్న జిజ్ఞాసేపోయింది. "అన్నయ్యా, క్షమించగల్గితే క్షమించు" అనేసేడు.

తెల్లబోయిన ఆయన లేచి దగ్గరగా కౌగలించుకునే మైమరపు చెందేడు వెక్కివెక్కి ఏడుపు నిలబెట్టుకోలేని మందేశం వీపు నిమురుతూనే,రుద్ధకంఠంతో "ఎప్పుడూ మనం అంతా ఒకటే కాదురా! అల్లా రెండేలు పడతావేమిటి?" అని అనేటప్పటికి, మందేశం చంటిపిల్లాడే అయిపోయేడు.

ఇంకో రెండు వారాలు, మనుగుడుపులు వెళ్లేవరకైనా ఉండండి అని అల్లుడిలా బ్రతిమాలించుకుంటున్న మామగారు అటువైపు వచ్చి, ఈ సమిష్టి కలయికకు అదిరిపోయి, లోపలకు అడుగులు వేసేసేడు.

ఆ సాయంకాలం బండిలో తనకు ఇంక స్థలం లేదన్నట్లుగానే వెళ్లిపోయేడు.

ఈనాటికీ ఆలోచిస్తూనే వుంటాడు, పుట్టింటికీ అత్తింటికీ మధ్యదూరం ఎంతని, మందేశం మాట్లాడలేక మూతికుట్టుకున్న సుబ్బులక్ష్మి వైపు కళ్లతోనే ప్రశ్నించి ఆలోచిస్తూనే వున్నాడు రెండిటికీ దూరం ఎంత? ★